ప్రోత్సహిస్తే మరింత మెరికలే..



విభిన్న ప్రతిభావంతుల క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కలెక్టర్ మాధవీలత

- జిల్లా కలెక్టర్ మాధవీలత
- విభిన్న ప్రతిభావంతులకు క్రీడా పోటీలు

ప్రకాశంనగర్: తగిన ప్రోత్సాహం అందిస్తే ప్రత్యేక అవసరాలు గల పిల్లలూ మెరికల్లా తయారవు తారని కలెక్టర్ కె.మాధవీలత అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాలలో జిల్లా సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులకు క్రీడా పోటీలు నిర్వహించారు. దీనికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. ఇటువంటి పిల్లల సంరక్షణ కష్టంతో కూడుకుందని, వారిని సంరక్షిస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సేవలు అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సాహంగా వచ్చిన వారంతా విజేతలేనని కలెక్టర్ అన్నారు. కొన్నిచోట్ల ఆధార్ నంబరు సమస్య ఉన్న దివ్యాంగులకు పింఛన్లు రావడం లేదని తెలిసిందన్నారు. అటువంటి వారిని గుర్తించి వివరాలు తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది పిల్లలకు వైద్యపరంగా ఎటువంటి చికిత్స అవసరం ఉందో తెలియజేస్తే ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాకున్నా నెట్‌వర్క్ ఆసుపత్రిలోకి తీసుకు వస్తామన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సానుకూలంగా ఆదేశాలు జారీ చేసిన దృష్ట్యా ఆ మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సమగ్రశిక్షా ఐఈ కోఆర్డినేటర్ కనకబాబు మాట్లాడుతూ జిల్లాలోని 19 మండలాల నుంచి దాదాపు 160 మంది ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఈవీబీఎస్ నారాయణ, అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్‌కుమార్, ఎస్‌కేవీటీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న జేసీ తేజ్‌భరత్

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో కీలకమైందని, దీనిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులను జేసీ ఎన్.తేజ్ భరత్ కోరారు. అలాగే ఓటరు జాబితాల రూపకల్పనలో భాగంగా ఎన్నికల కమిషన్ చేపడుతున్న కార్యాచరణకు సహకారం అందించాలన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితాల సవరణ, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 2024 ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో భాగంగా గత నెల 27న జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించామని, ఈ జాబితాలను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు ఉచితంగా అందజేశామని తెలిపారు. 2024 జనవరి 5న తుది ఓటరు జాబితా ప్రచురిస్తామన్నారు. మొదటి దశ పోలింగ్ యూనిట్ల తనిఖీలో భాగంగా 5,500 బ్యాలెట్ యూనిట్లు, 6 వేల కంట్రోల్ యూనిట్లు, 4,950 వీవీ పాట్స్‌ల తనిఖీ పూర్తి చేసినట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నుంచి కె.రాజశేఖర్, బీజేపీ నుంచి బి.రామచంద్రమూర్తి, సీపీఎం నుంచి ఎస్ఎస్ మూర్తి, టీడీపీ నుంచి ఎ.గోవింద్, కాంగ్రెస్ నుంచి ఐ.రాజేష్ పాల్గొన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణకు సంబంధించి 624 కూపన్లను జనరేట్ చేసి, 308 మంది రైతుల నుంచి 2,104.320 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని జేసీ తెలిపారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి 10 ఎఫ్‌టీవోలకు గాను రూ.17 లక్షలు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు. కొనుగోలులో రైతులకు సందేహాలుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఫోన్ నంబర్లు 83094 87151, 0883–2940788లలో సంప్రదించాలన్నారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో సభ్యత్వం



సువర్ణవేణి

కడియం: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇంగ్లిష్ టీచర్‌గా పనిచేస్తున్న బి.సువర్ణవేణికి భారతీయ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌లో సభ్యత్వం లభించింది. ఈ మేరకు సంబంధిత కౌన్సిల్ నేషనల్ అడ్వయిజర్ డాక్టర్ డ్రామస్‌జేమ్స్ నుంచి తనకు ఉత్తర్వులు అందాయని సువర్ణవేణి స్థానిక విలేకరులకు బుధవారం వివరించారు. బాల్య వివాహాలు, కుల వివక్ష, బాలికా హక్కులపై అవగాహన కల్పించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

క్లస్టర్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రవీంద్రనాథ్

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో పార్టీ ఏర్పాటు చేసిన క్లస్టర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహిద్దామని ఎమ్మెల్సీ, పార్టీ నగర నియోజకవర్గ అబ్జర్వర్ వంక రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, క్లస్టర్ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ ఏర్పాటు చేసిన క్లస్టర్ వ్యవస్థను పటిష్టం చేసి ఎన్నికలకు సర్వ సన్నద్ధం కావాలన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా పాలనా వికేంద్రీకరణ జరిగినట్టే క్లస్టర్ వ్యవస్థ ద్వారా పార్టీ సంస్థాగత వికేంద్రీకరణ ద్వారా మరింత బలోపేతం చేద్దామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కలసికట్టుగా కృషి చేద్దామన్నారు. సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, క్లస్టర్ అధ్యక్షులు పోలు విజయలక్ష్మి, అజ్జరపు వాసు, మజ్జి అప్పారావు, పెంకే సురేష్, నాయకులు బర్రే కొండబాబు, కొత్త విజయరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం



ఒకటో డివిజన్‌లో పర్యటిస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఒకటో డివిజన్ పార్టీ ఇన్‌చార్జి ముప్పన ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో డివిజన్‌లో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్కులను పరిశుభ్రంగా ఉంచడం వల్ల సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించవచ్చన్నారు. స్థానిక స్పిన్నింగ్ మిల్ ప్రహరీని ఆనుకుని ఉన్న నగర పాలక సంస్థ ఖాళీ స్థలాన్ని ప్రజోపకరంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.

నేటి నుంచి ‘ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..’

కడియం: మండలంలో గురువారం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మొదటి దశ మొదలవుతుందని ఎంపీడీఓ కె.రత్న కుమారి తెలిపారు. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. గ్రామ సచివాలయం పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. రాష్ట్ర విభజన సమయంలో పరిస్థితులు ఎలా ఉన్నాయి, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న చర్యలేంటి? ఆంధ్రప్రదేశ్‌పై సంక్షేమ పథకాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం ఎలా ఉంది? తదితర వివరాలను తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి గ్రామ వలంటీర్లు వివరిస్తారన్నారు. దీనికి ఈఓపీఆర్డీ వైవీఎస్ఎస్ లక్ష్మి నోడల్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తారని ఎంపీడీఓ వివరించారు. 9న దుళ్ల సచివాలయం-1, 10వ తేదీన దామిరెడ్డిపల్లి, 14న జేగురుపాడు-1, 15న జేగురుపాడు-2, 16న కడియం-1, 17న కడియం-2, 20న కడియం-3, 21న కడియం-4 సచివాలయాల పరిధిలో, 22న కడియపులంక-1, 23న కడియపులంక-2 పరిధిలో కార్యక్రమం ఉంటుందన్నారు.

26న బ్రాహ్మణ కార్తిక సమారాధన

సీటీఆర్ఐ: నగర బ్రాహ్మణ కార్తిక వన సమారాధనను ఈ నెల 26న ఆంధ్ర కేసరి జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహిస్తామని ఆ సమాఖ్య అధ్యక్షుడు దూర్వాసుల సత్యనారాయణ అన్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని స్థానిక మల్లిగవారి సత్రం ఎదురుగా ఉన్న నగర బ్రాహ్మణ సంఘ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. దీనిని జిల్లా బ్రాహ్మణ సమాఖ్య అధ్యక్షుడు మాదిరాజు శ్రీనివాస్ ఆవిష్కరించి మాట్లాడుతూ దేవదాయ ధర్మదాయ శాఖ రాష్ట్ర సలహా సభ్యులు జ్వాలపురం శ్రీకాంత్, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పేరి కామేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కార్యక్రమంలో జయకృష్ణ, పవన్‌కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





సరైన ప్రణాళికతోనే అభివృద్ధి



రిటైర్డ్ ప్లానింగ్ ఆఫీసర్‌ను సత్కరిస్తున్న రుడా వైస్‌చైర్మన్ బాలస్వామి

రాజమహేంద్రవరం సిటీ: సరైన ప్రణాళిక ఉంటే అన్ని ప్రాంతాలు అభివృద్ధి సాధ్యమవుతుందని రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (రుడా) వైస్ చైర్మన్ బి.బాలస్వామి అన్నారు. బుధవారం టౌన్ ప్లానింగ్ డే సందర్భంగా స్థానిక రుడా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ డే వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రణాళికా, ఇంజినీరింగ్ విభాగాలు సమన్వయంతో సాగితే ప్రగతి బాట పట్టవచ్చన్నారు. రుడా ఏర్పడిన ఈ కొద్ది కాలంలోనే అనేక పనులు చేపట్టామన్నారు. మిగిలిన పనులు, మాస్టర్ ప్లాన్ కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. అనంతరం పలువురు ఎల్‌టీపీలను, రిటైర్డ్ ప్లానింగ్ ఆఫీసర్లను మెమెంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో రుడా ప్లానింగ్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాస్, రుడా ఏపీఓ ఎం.అనిత, జేపీఓలు ఆర్‌వీ కోటేశ్వరరావు, లక్ష్మీజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి



నగరంలో ట్రాఫిక్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

కంబాలచెరువు: నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. బుధవారం స్థానికంగా ట్రాఫిక్ పరిస్థితులను తెలుసుకునేందుకు క్షేత్ర పరిశీలన చేశారు. రద్దీ ప్రాంతాలను చూశారు. సిగ్నలింగ్ వ్యవస్థ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉన్న అవకాశాలను స్వయంగా పరిశీలించారు. వర్తక, వాణిజ్య వ్యాపారాల నిమిత్తం రాజమహేంద్రవరం నగరానికి వేలాది మంది ప్రజలు, వ్యాపారులు రోజూ వస్తున్న నేపథ్యంలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతోందని ఆయన అన్నారు. చిరు వ్యాపారాలన్నీ ఫుట్‌పాత్‌లపై అధికంగానే జరుగుతున్నాయని, వీటివల్ల ఇబ్బంది వస్తుందన్నారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక రూపొందించాలని ట్రాఫిక్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ సీఐలు జి.మధుబాబు, కె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఇంటింటా ప్రచారం

ప్రకాశంనగర్: ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కోరుతూ సీపీఐ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకురాలు సేపని రమణమ్మ అధ్యక్షతన నగర కార్యవర్గ సమావేశం జరిగింది. మధు మాట్లాడుతూ రైతు, కార్మిక సమస్యలపై ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో ధర్నా నిర్వహిస్తామన్నారు. పార్టీ నగర కార్యదర్శి వి.కొండలరావు, సహాయ కార్యదర్శులు సప్ప రమణ, సిడగం నౌరుజి, నల్ల రామారావు, చింతలపూడి సునీల్ పాల్గొన్నారు.



పేదల చెంతకే మెరుగైన వైద్యం



ధవళేశ్వరంలో ఆరోగ్య పరీక్షలను పరిశీలిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారి సుధాకర్

ధవళేశ్వరం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల చెంతకే మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ఈఓపీఆర్డీ టి.కృష్ణ అన్నారు. ధవళేశ్వరం సచివాలయం-4 పరిధి స్థానిక బాలికోన్నత పాఠశాలలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఈఓపీఆర్డీ కృష్ణ, తహసీల్దార్ చిన్నారావు, పంచాయతీ కార్యదర్శి డి.సూరిబాబు పర్యవేక్షించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి కె.సుధాకర్ ఆధ్వర్యంలో వైద్యులు నాగదేవి, రోహిత, జెస్సీలు సేవలందించారు. 691 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఇందులో 11 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రిఫర్ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. నాయకులు పుట్టా పరేష్‌నాథ్, శ్రీరంగం బాలరాజు, గూటం రాజు, కల్యాణి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



బంద్‌లో భాగంగా ర్యాలీ చేస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు

కంబాలచెరువు: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ విద్యా సంస్థల బంద్ విజయవంతమైందని వామపక్షాల నాయకులు ఎస్.కిరణ్‌కుమార్, చింతలపూడి సునీల్ తెలిపారు. స్థానిక కోటిపల్లి బస్టాండ్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద వామపక్ష విద్యార్థి యువజన సంఘాల నాయకులు బుధవారం రాష్ట్ర బంద్ సందర్భంగా మాట్లాడారు. అనేక పోరాటాలు, 32 మంది విద్యార్థి యువజనుల ప్రాణ త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం దారుణమన్నారు. దీనికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల కార్మికులు అనేక ఉద్యమాలు చేస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. మోదీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అన్నివిధాలా నిర్లక్ష్యం చేస్తున్నా ఇక్కడి బీజేపీ నేతలు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. బంద్ జరగకుండా కొన్ని ప్రాంతాల్లో విద్యార్థి యువజన నాయకులను గృహ నిర్బంధాలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. సంఘాల నాయకులు కె.భానుప్రసాద్, దినేష్, శ్రీను, మహర్షి, విజయ్‌కుమార్‌రెడ్డి, కె.శ్రీనివాస్, స్టాలిన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వ సంస్థ) | సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ
డి.నెం.2-26-1, 50 బిల్డింగ్స్ సెంటర్, వార్డు నెం.5, శ్రీనగర్, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా-533003. ఫోన్: 0884-2366727

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: తేది. 27.11.2023, ఉ॥ 10.30 గం.లకు
ధరావత్తు మరియు బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది: 24.11.2023, సాయంత్రం 4.00 గం.ల లోపు

కెనరా బ్యాంక్, డెయిరీ ఫామ్ సెంటర్ బ్రాంచ్ (13262). ఫోన్: 7382616749

1. ఋణగ్రహీత(లు): శ్రీమతి అవాల మంగా గౌరీ, భర్త: ఎ. మూర్తి మరియు హామీదారు: శ్రీ అవాల మూర్తి, తండ్రి: ఎ అప్పారావు.
బకాయి మొత్తం: తేది. 31.10.2023 నాటికి రూ. 18,94,660.74 /- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీమతి అవాల మంగా గౌరీ: తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సబ్-రిజిస్ట్రీ, కాకినాడ మండలం, రమణయ్యపేట గ్రామపంచాయతీ, రమణయ్యపేట గ్రామము, ఎస్.నెం. 27, డి.నెం.1-422/16 నందు, మొత్తం 0-04 1/3 సెంట్లలో దక్షిణం వైపుగా 81-76 చ॥గ॥ మరియు అందులోని ఆర్.సి.సి. గ్రౌండ్ మరియు 1వ అంతస్తు కలిగిన రెసిడెన్షియల్ బిల్డింగ్. ఐటమ్ నెం.1: 56-88 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 16.0 అ॥ లేదా 4.87 మీ॥: ఐటమ్ నెం.2 భాగం మరియు ఇతరుల స్థలం, పడమర: 16.0 అ॥ లేదా 4.87 మీ॥: 16 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం: 32.0 అ॥ లేదా 09.75 మీ॥: ఇతరులకు అమ్మిన స్థలం, దక్షిణం: 32.06 అ॥ లేదా 09.75 మీ॥: ఎ.పి.ఎస్.పి. స్థలం. ఐటమ్ నెం-2: 24-88 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: 08.0 అ॥ లేదా 02.43 మీ॥: కె. శారదాదేవి యొక్క స్థలం, పడమర: 08.0 అ॥ లేదా 02.43 మీ॥: ఐటమ్ నెం.1, ఉత్తరం: 28.0 అ॥ లేదా 08.53 మీ॥: ఇతరులకు అమ్మిన స్థలం, దక్షిణం: 28.06 అ॥ లేదా 08.53 మీ॥: ఎ.పి.ఎస్.పి. స్థలం.
రిజర్వుధర: రూ. 13,10,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,31,000/-

కెనరా బ్యాంక్, రావులపాలెం బ్రాంచ్ (2777), ఫోన్: 8331015635

2. ఋణగ్రహీత(లు): శ్రీ. బాదంపూడి రవి కుమార్, తండ్రి: బి అగస్టి రావు.
బకాయి మొత్తం: తేది. 31.10.2023 నాటికి రూ. 10,73,972/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు శ్రీ. రవికుమార్ బాదంపూడి: తూర్పుగోదావరి జిల్లా, కడియం సబ్-రిజిస్ట్రీ, రాజమండ్రి రూరల్ మండలం, బొమ్మూరు గ్రామపంచాయతీ ఏరియా, ఆర్.ఎస్ నెం. 73 నందు ఎ. 86.90 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో ఎ. 80.44 సెంట్లలో మధ్యగా నున్న ఎ. 2.50 సెంట్లలో ఎ. 0.88 సెంట్లు లేఅవుట్ భూమిలో ప్లాట్ నెం. 231 నందు 300 చ॥గ॥లలో ఉత్తరంవైపునున్న 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల స్థలంతో అందులో నూతనంగా నిర్మించిన సెంటర్ కేటాయించబడిన, నమోదు ఇంటి నెం. 1-666 కలిగిన డాబా. హద్దులు: తూర్పు: లేఅవుట్ రోడ్డు, పడమర: ప్లాట్ సైట్ నెం. 238 కు చెందిన ప్రహరీ గోడ, ఉత్తరం: ప్లాట్ సైట్ నెం. 232 కు చెందిన ప్రహరీ గోడ, దక్షిణం: ఈ ప్లాట్‌లో పై మూలకొండా రెడ్డికి చెందిన మిగతా స్థలం. ఈ పై హద్దులలో గల 150 చ॥గ॥లు లేదా 125.41 చ॥మీ॥ల స్థలంతో అందులో నూతనంగా నిర్మించిన డాబా అన్ని ఫిట్టింగ్‌మెంట్ హక్కులు వగైరాతో సహా యావత్తు.
రిజర్వుధర రూ. 26,69,000/- | ధరావత్తు సొమ్ము రూ. 2,66,900/-

ఇ-వేలం తేది & సమయం: తేది. 14.12.2023, ఉ॥ 10.30 గం.లకు
ధరావత్తు మరియు బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది: 13.12.2023, సాయంత్రం 4.00 గం.ల లోపు

కెనరా బ్యాంక్, కాకినాడ వాకలపూడి బ్రాంచ్ (13258), ఫోన్: 9440905121

3. ఋణగ్రహీత(లు): 1. మెస్సర్స్ సిద్ధిసాయి రోవర్స్ స్పోర్ట్స్ అండ్ జనరల్స్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: శ్రీ శివానంద విస్సకోట, 2. శ్రీ శివానంద విస్సకోట. బకాయి మొత్తం: తేది. 31.10.2023 నాటికి రూ. 8,44,610.30/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు: ఆస్తి యజమాని/తనఖాదారుని పేరు: శ్రీ విస్సకోట శివానంద: తూర్పు గోదావరి జిల్లా, పూర్వము కాకినాడ సబ్-రిజిస్ట్రీ, ప్రస్తుతం సర్పవరం సబ్-రిజిస్ట్రీ, కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామపంచాయతీ, రమణయ్యపేట గ్రామము, సర్వే నెం.290/1 నందు భూమిని ఇంటి స్థలములుగా మార్చగా అందులో డి.నెం.10-598/1 మరియు 10-598/బి కలిగిన 129½ చ॥గ॥ విస్తీర్ణమునకు సంబంధించిన అన్ని వినియోగ, సీటిమార్గాలు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు ఈ దిగువ కొలతలు మరియు హద్దులలో: తూర్పు: బుద్ధవారపు సూర్యనారాయణమూర్తి మరియు ఇతరులకు చెందిన స్థలము 37 అ॥; పడమర : 37 అ॥ 15 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: కొత్తపల్లి వారిని యొక్క మిగిలిన స్థలము 31.6 అ॥; ఉత్తరం : ఎ.పి.ఎస్.పి. రోడ్డు 31.6 అ॥.
రిజర్వుధర రూ. 40,05,000/- | ధరావత్తు సొమ్ము రూ. 4,00,500/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, కాకినాడ ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు.
ఇ-వేలం విధానం మరియు నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణికృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 06.11.2023, ప్రదేశం: కాకినాడ ప్రాంతీయ కార్యాలయం | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

